ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం | 22 | మార్చి | 2025 | పేజీలు: 5

ఎల్ఆర్ఎస్ రాయితీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా

# చర్యలు తీసుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్



ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా

# పదో తరగతి పరీక్షలు



పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, జిల్లా విద్యాధికారులు

మంచిర్యాలలో ఓ పరీక్ష కేంద్రంలో రెండు గంటల ఆలస్యంగా పరీక్ష ప్రారంభం

ఆదిలాబాద్ జిల్లాలో 10013 మంది విద్యార్థుల హాజరు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాం తంగా ప్రారంభ మయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ని నిర్మల్, ఆదిలాబాద్, ఆసిఫా బాద్ కొమరం భీమ్, మంచి ర్యాల, జిల్లాలలో పదవ తర గతి పరీక్షలు ప్రశాంతంగా ప్రా రంభమయ్యాయి. ఈ పరీక్షల ను జిల్లా కలెక్టర్లు ఎస్పీ లు జి ల్లా విద్యా ధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించారు. పరీ క్ష కేంద్రాలను తనిఖీలు చేశా రు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జర గకుండా ప్రత్యేక స్కాడ్ లను నియమించి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదు ర్కోకుండా

..మిగతా 2లో



మార్చి చివరిలోగా హమాలీ లైసెన్స్

# జారీ ప్రక్రియ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** అమాలి లైసెన్సుల జారీ ప్రక్రియను మార్చి నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.కలెక్టరే ట్ సమావేశ మందిరంలో హ మాలిల సమస్యలు, లైసెన్స్ ల పై శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా సమావేశం నిర్వహించి కమిటితో చర్చించారు. వ్యవ సాయ కమిటీలలో హామలీల కు కొత్తగా లైసెన్సులు ఇచ్చుట కు జిల్లా స్థాయి సమీక్షా సమా వేశం నిర్వహించారు. వ్యవసా య కమిటీల అధికారులకు హ మాలి లైసెన్సులు జారీ చేయు టకు పేపర్ ప్రకటన ద్వారా ద రఖాస్తులు స్వీకరించి ఎంపిక ప్రక్రియను మార్చి చివరి లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఈ కమిటీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛైర్మెన్ జిల్లా మార్కె టింగ్ అధికారి జిల్లా సహకార అధికారి జిల్లా మేనేజర్ మార్క్ ఫెడ్, అసిస్టెంట్ లేబర్ కమిష నర్, సిఈఓ గుడి హత్నూర్ పి ఏసిఎస్, సబ్ కలెక్టర్,ఆర్ డి ఓ లు సభ్యులుగా ఉంటారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ క లెక్టర్ అభిగ్యాన్ మార్కెట్ కమి టీ చైర్మన్, మార్కెటింగ్ , మా ర్క్ ఫెడ్, సహకార శాఖ, అధి కారులు, తదితరులు ఉన్నారు.

# నీటి పొదుపు.. రేపటి మదుపు

నీటి వృధా మానవాళికి వ్యధ.. నీటి బొట్టు బొట్టు ఒడిసి పట్టు

ఇంటి వద్దే ఇంకెలా ఇంకుడు గుంతలు చేపట్టాలి

భూగర్భ జలాల పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత

గ్రామీణ యువత నీటి వనరులపై ప్రజలను చైతన్యవంతులుగా చేయాలి

రేపటి భవిష్యత్ తరాలకు నీటిని అందివ్వాలి

నీటి సంరక్షణ పద్ధతులపై అన్నదాతలకు అవగాహన

క్షేత్రస్థాయిలో అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలి

బోథ్, ఎంపీడీవో ఎల్ రమేష్



**బోథ్, మార్చి 21 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలో చింతగూడ బాబేర, నేరేడుపల్లి గ్రామాలను శుక్రవారం ఎంపీడీవో ఎల్ రమేష్ సందర్శించి నీటి సంరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నీటి సంరక్షణ కు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పేర్కొన్నారు. అలాగే నీటి బొట్టును ఒడిసి పట్టి వృధా కాకుండా చూడాలని తెలిపారు. ముఖ్యంగా అన్నదాతలు దీనికి నడుం బిగించాలని చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకెలా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెంపొంది , నీటి ఎద్దడిది కొంతవరకు అరికట్టవచ్చని తెలిపారు. చదువుకున్న గ్రామీణ యువత తమ పరిధిలో నీటి సంరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించేలా పూనుకోవాలని సూచించారు. స్థాయిలో అధికారులు నీటి సంరక్షణ పద్ధతులు పై అవగాహన కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనితో పాటుగా భూగర్భ జలాల పరంగా నీటిని పెంపొందించే చర్యలు చాలా మంచివని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అతుల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి, రవితేజ, ఏఈఓ శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని ఏర్పాట్లు చే శారు. మంచిర్యాల జిల్లా కేం ద్రంలోని ఓ పరీక్ష కేంద్రంలో ఒక పేపర్ కు బదులు మరో ప్రశ్న పత్రం ఇవ్వడం వల్ల పరీక్ష రెం డు గంటలు ఆలస్యంగా జరి గింది. మొదటి రోజు జరిగే పరీ క్ష ప్రశ్న పత్రంకు బదులు ఇతర పరీక్ష ప్రశ్నపత్రాలు ఇవ్వడం వ ల్ల విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. దీంతో అధికారులు వెంటనే శుక్రవారం జరిగే పరీక్ష ప్రశ్న పత్రాలను తెప్పించి పరీక్ష ను ప్రారంభించారు. దీంతో ఆ పరీక్ష కేంద్రంలో రెండు గంటలు ఆలస్యంగా పరీక్ష ప్రారంభమైంది. ఆదిలాబాద్ జిల్లాలో మొ త్తం 52 పరీక్ష కేంద్రాలలో 10043 మంది విద్యార్థులకు గాను 10013 మంది విద్యార్థులు హాజరయ్యారు.మొత్తం 30 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు మొదటి రోజు గైర్హాజరయ్యారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ శ్యామలా దే వి రెండు పరీక్ష కేంద్రాలను తని ఖీ చేయగా జిల్లా విద్యాధికారి ణి ప్రణీత ఆరు పరీక్ష కేంద్రాల ను తనిఖీ చేశారు. మరో ప్రత్యే క జిల్లా విద్యాధికారి వేణు గో పాల్ ఏడు పరీక్ష కేంద్రాలను త నిఖీ చేశారు. ఇదిలా ఉండ గా ప్రత్యేక స్కాడ్ లు ముగ్గురు 16 పరీక్ష కేంద్రాలను తనిఖీచేశా రు. నిర్మల్, కొమరం భీం ఆసి ఫాబాద్, మంచిర్యాల, జిల్లాలో కూడా ప్రశాంతంగా పదవ తర గతి పరీక్షలు ప్రారంభమైనట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

**ఒక ప్రశ్న పత్రం కు బదులు మరో ప్రశ్న పత్రం పంపిణీ**

**అవాక్కయిన విద్యార్థులు .. రెండు గంటలు పరీక్ష ఆలస్యం**

**జిల్లా కలెక్టర్ సీరియస్**

తెలంగాణలో పదో తరగతి ప రీ క్షలు మొదలయ్యాయి. అ యితే పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారులు నిర్లక్ష్యం బయటపడింది. ఒక ప్రశ్న ప త్రానికి బదులు మరో ప్రశ్న ప త్రం ఇవ్వడంతో పరీక్ష రెండు గంటల ఆలస్యంగా మొదలైం ది ఒక సబ్జెక్టుకు ప్రిపేర్ అయితే మరో సబ్జెక్టు పేపర్ రావడంతో విద్యార్థులు ఓకింత ఆందోళ నకు గురయ్యారు. ఈ విషయా న్ని అక్కడ అధికారులకు తెలి యజేయడంతో జరిగిన తప్పి దాన్ని గుర్తించారు. వెంటనే మ రో పేపర్ తెప్పించి పరీక్ష రాయించారు. అది అప్పటికి రెం డు గంటలు గడిచిపోయింది. మంచిర్యాల జిల్లాలో ఈ ఘట న చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పి బాయ్స్ హైస్కూ ల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యా యి. ఉదయం విద్యార్థు లంతా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నా రు. పరీక్ష హాల్లో తమకు కేటా యించిన సీట్లలో విద్యార్థులు కూర్చున్నారు. పరీక్షలు రాసేం దుకు విద్యార్థులు సిద్ధమయ్యా రు. వెంటనే అక్కడి ఇన్విజిలే టర్ లు పరీక్ష పత్రాలను విద్యా ర్థులకు ఇచ్చారు. ఆ ప్రశ్న ప త్రాన్ని చూసే విద్యార్థులంతా ఒక్కసారిగా అవ్వక్కయ్యారు. ఒక ప్రశ్న పత్రానికి బదులుగా మరో పేపర్ ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాని గుర్తించి చెప్పడంతో అధి కారులు హైరానా పడ్డారు. హ డావుడిగా మరో పేపర్ తెప్పిం చ డంతో దాదాపు రెండు గంట లు ఆలస్యంగా విద్యార్థులు ప రీక్షలు రాశారు.

**కలెక్టర్ సీరియస్**

ప్రశ్న పత్రం తారు మారైన విష యం కలెక్టర్ దృష్టికి వెళ్ళింది. దీంతో జిల్లా కలెక్టర్ పరీక్ష సి బ్బంది పై పరీక్ష ఆలస్యం పట్ల కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒ క ప్రశ్న పత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచా రణ జరిపి నివేదిక అందిం చాల్సిందిగా డి ఈ ఓ కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్ల క్ష్యం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.

**ఆదిలాబాద్ లో జిల్లా కలెక్టర్**

స్థానిక విద్యానగర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఆశ్ర మ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించా రు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల ను సందర్శించి విద్యార్థు ల హాజరు శాతాన్ని డీఈఓ ప్రణీతను అడిగి తెలుసుకున్నా రు.పరీక్షా కేంద్రాలలో అన్ని మౌ లిక వసతుల ను పరిశీలించి, పరీక్షలు అయ్యేంతవరకు పక డ్బందీగా వ్యవహరించాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు, ఎలా క్ట్రానిక్ పరికరాలు, తదితర పరీక్షా కేంద్రాలకు తీసుకురా కుండా తగు జాగ్రత్తలు తీసు కో వాలని, ఎలాంటి అవాంచనీ య సంఘటన లు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

## సిబ్బందికి పరీక్షల సందర్భంగా సూచనలు ఇచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** పట్టణంలోని లిటిల్ స్టార్ హై స్కూల్, గవర్నమెంట్ గెజిటెడ్ నెంబర్ వన్ హై స్కూల్ లలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పరి శీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేం ద్రాలలోనికి సెల్ఫోన్ లు, ఎల క్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని తెలిపి దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంట ర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్య వేక్షిం చాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులను నిర్వహించాలి





**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ప్రజలకు నాణ్యమైన సేవలను ప్రతి క్షణం అందించేందుకు సి ద్ధంగా ఉండాలి**

**పట్టణంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎ స్పీ**

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన ల క్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆదిలాబా ద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టే షన్, మహిళా పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ మొదటగా సిబ్బంది ద్వారా పూల మొక్క అందుకొని స్వా గతాన్ని స్వీకరించారు. తదు పరి పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహ నాలపై ఆరా తీశారు. దీర్ఘకా లికంగా పెండింగ్ లో ఉన్న కేసు లపై చార్జ్ సీటు దాఖలు చేసి బాధితులకు సత్వర న్యాయం అదే విధంగా కృషి చేయాల న్నారు. ప్రజలకు ప్రతి ఒక్క పోలీసు అధికారి సకాలంలో నా ణ్యమైన సేవలను అందించిన ప్పుడే పోలీసు వ్యవస్థ యొక్క కీర్తి ప్రతిష్టను పెంపొందించబ డతాయని తెలిపారు. ప్రతి ఒ క్కరూ నిబద్ధతతో విధులను ని ర్వర్తించాలని సూచించారు. నూతన పోలీసు సిబ్బంది ప్రతి ఒక్క పోలీసు విధులను నేర్చు కుని నూతన ఉత్సాహంతో విధుల నిర్వర్తించాలని సూచిం చారు. పట్టణంలో శాంతిభద్రత ల పరిరక్షణ కై నిఘా వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలన్నా రు. ట్రాఫిక్ సమస్యలపై అధికా రులను అడిగి తెలుసుకుని శా శ్వత పరిష్కారానికి కృషి చే యాలన్నారు. అదేవిధంగా మహిళల సమస్యలపై త్వరిత గ తిన స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మహిళా పోలీసు సిబ్బందితో మాట్లాడు తూ సమస్యలపై వచ్చిన మహిళలకు ప్రత్యేకంగా కౌన్సిలిం గ్ ఇస్తూ కుటుంబ సమస్యల ను పరిష్కరించాలని, లేని యె డల చట్టపరంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్న క్ష ణాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకునే విధంగా అప్ర మత్తమై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు సునీల్, శ్రీనివాస్ ఎస్ఐ లు అశోక్, పద్మ, ఇసాక్, పి ఎ స్ ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా .. విద్యార్థులకు వినికిడి పరిక రాల పంపిణీ


**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని మారుమూల గిరిజన ప్రాంతాలలో నీటి ఎద్దడి తలె త్తకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త ఆదేశించారు.శుక్రవారం ఐటిడిఏ ఆశ్రమ వికాశం ప్రత్యే క పాఠశాల కె. బి. కాంప్లెక్స్ ఉ ట్నూర్ ఆదిలాబాద్ జిల్లా లో ఆశ్రయ్ ఆకృతి హైదరాబాద్ వారి సౌజన్యంతో గిరిజన వి ద్యార్థిని, విద్యార్థులకు వినికిడి పరికరాలు ఉచిత పంపిణీ కా ర్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఓ ఖు ష్బూ గుప్తా పాల్గొని సుమారు 10లక్షలు విలువ గల వినికిడి పరికరాలు విద్యార్థులు, విద్యా ర్థినులకు అందించారు. ఈ కా ర్యక్రమంలో ఏపివో పివిటిజి మనోహర్, ఏఓ రఘు, ఎటిడి ఓ క్రాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, ఆశ్రయ్ ఆ కృతి నుంచి వచ్చిన ఉపాధ్యా యులు తదితర సిబ్బంది పా ల్గొన్నారు.అనంతరం కేబి కాంప్లెక్స్ లోని సమావేశ మంది రంలో గాదిగుడ, నార్నూర్, ఉట్నూర్, మండలాల పంచా యతీరాజ్, గ్రామీణాభివృద్ధి విభాగాలపై



ప్రాజెక్ట్ అధికారి సమీక్ష నిర్వహించి గిరిజన గ్రా మాల్లో తాగునీటి నిర్వహణ విధులను నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీ లకు సూచించారు. ఇంటింటికీ నీళ్లను అందించే బాధ్యతను వా ళ్లకే ఇవ్వాలని తెలిపారు. అధి కారులే తాగునీటి బాధ్యత ల ను సమర్థంగా నిర్వహించాలని అన్నారు. గ్రామాల వరకు రక్షి త మంచి నీటిని సరఫరా చేసే బాధ్యతను మిషన్ భగీరథ వి భాగమే తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ మండలాల్లోని హ్యా బిటేషన్ గ్రామాలలో త్రాగు నీ రు సమస్య లేకుండా చూడాల ని ఆదేశించారు, ఆవాసాలపై సమగ్రంగా సర్వే చేయాలని ఆ దేశించారు. మిషన్ భగీరథద్వా రా ఏమైనా సమస్య ఉంటే త మ దృష్టికి తీసుకురావాలని, అలాగే నీరు లేని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చే యాలనీ అన్నారు. క్లోరినేషన్ జరిగే విధంగా చూడాలని ఎం పి ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ తనాజీ, డిఈ శివప్రసాద్, డిఎల్ పిఓ ప్రభాకర్, ఆర్ డబ్ల్యూఎస్, పం చాయతీ సెక్రటరీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** భూముల క్రమబద్ధీకరణకు ప్ర భుత్వం అవకాశం కల్పించిన రాయితీని ప్రజలు, లబ్ధి దారు లు సద్వినియోగం చేసుకునే వి ధంగా వారిని మరింత ప్రోత్స హించాలని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఎల్ ఆర్ ఎస్ 2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్ధీ కర ణ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభు త్వం 25 శాతం రిబెట్ తో కూ డిన చెల్లింపు ద్వారా ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని ఈ విషయాన్ని ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ, రిబేట్ సదుపాయం సద్విని యోగం చేసుకునేలా చూడాల ని, ఇప్పటి వరకు ఎంతమంది పెమెంట్ చేశారు, తదితర వా టి పై శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా దాన కిషోర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ అధికారు లతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం మున్సిపల్, పంచా యి తి దరఖాస్తులు 20, 381 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లో 1584 పే చేయడం జరిగిందని, ఇందులో 620 మందికి ప్రొసీ డింగ్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. మిగితా పెండింగ్ ద రఖాస్తులు ఈ నెల 31 లోగా పేమెంట్ చేయాలనీ, గడువు లోగా కడితే 25 శాతం రీబెట్ వర్తిస్తుందని, గడువు ముగిసిన తరువాత 25 శాతం రిబెట్ వ ర్తించదని అన్నారు. మున్సిప ల్, పంచాయితి, మీ సేవలో , ఎల్ ఆర్ ఎస్ మేల్ ద్వారా కూడా కట్టవచ్చని, ఈ అవకా శం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసు కోవాలని, అందుకు అధికారు లు తగు చర్యలు తీసుకోవా లని సూచించారు.ఈగూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యా మలాదేవి, ట్రైనీ కలెక్టర్, సం భందిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# తీసుకొస్తా వరాల వివరాల నివేదికను సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఇసుక లభించే స్థావ రాల వివరాల నివేదిక తయా రు చేసి త్వరితగతిన సమర్పిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి ఆ దేశించారు.జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశం కలెక్టరేట్ స మావేశ మందిరంలో సంబంధి త అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదన పు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలసి సమావేశం నిర్వహించా రు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం జిల్లా కలెక్టర్ చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ స మావేశానికి జిల్లా ఎస్పీ, ట్రైన్ కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్, ఏ డి మైన్స్, డిడి గ్రౌండ్ వాటర్ ఇరిగేషన్ పెన్ గంగా అధికారు లు తదితరులు పాల్గొన్నారు. సంబంధిత మండలాల తహ సిల్దార్లు జైనథ్, బీంపూర్, బేల, సాత్నాల, బోరజ్, అధికారు లను స్థానిక అవసరాలకు గాను తహసిల్దారులు సంబం ధిత మండలంలో ఇసుక బీచ్%శ్రీ% లను గుర్తించి నివేదిక ఇవ్వవ లసిందిగా తెలిపారు.తహ సి ల్దార్లు బీచ్ లను గుర్తించి ఇస్తే గ్రౌండ్ వాటర్, ఎడి మైన్స్, ఇరి గేషన్ రెవెన్యూ ,అధికారులు అందరూ కలిసి ఎంత ఇసుక ఉన్నది స్థానిక అవసరాలకు ఎంత వాడుకోవచ్చు ఆ వివ రాలను నివేదిక రూపం లో త్వరగా పంపాలని ఆదేశించారు.

# ఖండాలలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** ఖండాల గ్రామంలో నీటి స మస్య తలెత్తకుండా ప్రత్యమ్నా య చర్యలు తీసుకోవడం జరు గుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఖండాల గ్రామం లో 68 కుటుంభాలు, 342 జ నాభా ఉందని, ఖండాల గ్రామ ము నుండి 4 కి.మి దూరం లో వాగు వద్ద బోర్ వెల్ వేసి అక్క డి నుండి పైపు లైను ద్వార ఖం డాల గ్రామము లోని జిఎల్ ఎస్ ఆర్ ట్యాంకు ద్వారా ఉద యం 7:00 గం. లకు, సాయం త్రం 6:00 గం. లకు రోజుకు 10,000 లీటర్ల నీటిని సరఫరా చేయడము జరుగు తుందన్నా రు. ఉదయము ఒక గంట పా టు, సాయంత్రము ఒక గంట నీటిని సరఫరా చేయడం జరు గుతుందనీ అన్నారు. ముఖ్యం గా ఖండాల గ్రామము లో బూ గర్భ జలాలు అడుగంటి పోవ డము తో నీటి సరఫరా నిర్ణీత సమయం లో చేయడము జరు గుతుందని , ప్రత్యామ్నాయ ది శగా ట్యాంకర్ల ద్వారా నీటిని అవసరమైన సందర్భం లో గ్రా మ పంచాయితి ట్యాంకరు ద్వా ర సరాఫరా చేయడము జరు గుతుందన్నారు. మిషన్ భగీర థ నీరు రెండు రోజులకోసారి వస్తున్న సందర్భం లో తీవ్ర స మస్య ఏర్పడుతుందని గ్రామ స్తులు తెలుపుతున్నారని , అ యితే గ్రామస్థులకు తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా గ్రామం లో నిర్మించిన చిన్నపాటి ట్యాం కు కు సమీపంలోని బోరుబావి నుంచి పైపులైన్ కనెక్షన్ యి చ్చి దీని ద్వారా ప్రతి రోజు ఉద యం , సాయంత్రం రెండు సా ర్లు ఆ ట్యాంకు ను నింపడం జ రుగుతుందని,దీంతో ఉదయం 5 వేల లీటర్లు, సాయంత్రం ఐ దు వేల లీటర్ల ను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. భూగర్బజలాలు అడుగంటి పో వడం ద్వారా నీటి సమస్య త లెత్తుతుందని అందుకు ప్రత్యా మ్నాయ చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. బావుల్లో నీరు అ డుగంటి పోతున్న సం దర్భం లో నీరు బురదగా వస్తు న్నాయని, గ్రామస్తులు అవే నీరు త్రాగటం వల్ల అనారోగ్యా నికి గురవుతారని, ఇంటింటికీ మిషన్ భగీరథ నల్లాలను ఏ ర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడో దూరం లో ఉన్న బావి దగ్గరికి వెళ్లి నీరు తెచ్చుకోవడం కన్నా ఇంట్లోనే భగీరథ నల్లాల ద్వారా నీటిని వినియోగించు కోవాలని కోరారు.

# రాష్ట్రపతి అల్పాహారం విందుకు ఆదిలాబాద్ ఎంపీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** భారత రాష్ట్రపతి నిర్వహించి న అల్పాహార విందు సమావే శానికి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కి హాజ రయ్యే ఘనత దక్కింది. ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్ కల్చ రల్ సెంటర్ లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణకు చెందిన పార్లమెంటు సభ్యులు ఒక్కటయ్యారు. ఒడిశా, కర్ణాట క, పశ్చిమ బెంగాల్, గోవా, అండమాన్ %ూ% నికోబార్ దీవు లు, దాద్రా %ూ% నగర్ హవేలీ, డామన్ %ూ% డయ్యూ, లక్షద్వీప్, తదితర అనేక ఇతర రాష్ట్రా లు, జాతీయ, ప్రాంతీయ ప్రా ముఖ్యత కలిగిన కీలక అంశా లపై చర్చలకు ఇది ఒక విలువై న వేదికను అందించింది. ప్రస్తు తం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఈ గౌరవప్రద మైన సభలో భాగం కావడం నిజంగా ఒక విశేషం.





### విద్యారంగానికి 30% నిధులు అడిగితే

## అక్రమంగా అరెస్టు చేయడం

# సిగ్గు చేటు

### అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి, సంఘాల నాయకుల ను విడుదల చేయాలి

### ప్రగతిశీల యువజన సంఘా ల నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** విద్యారంగానికి కేవలం 7.57 మాత్రమే నిధులు బడ్జెట్ లో కేటాయించడాన్ని నిరసిస్తూ అ న్ని విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో అసెం బ్లీ కార్యక్రమానికి వెళ్ళనీయ కుండా రాత్రి వివిధ విద్యార్థి జి ల్లాలో ఉన్న నాయకుల ను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యు వజన సంఘం పివై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యా రంగానికి అతి తక్కువ నిధులు 7.57% మాత్రమే కేటాయించ డాన్ని వ్యతిరేకస్తూ పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేయడానికి, విద్యార్థి గొంతుల ను నొక్కే ప్రయత్నం లో భాగం గానే పోలీసులు అక్రమంగా అరెస్టులకు పునుకున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏడో గ్యారంటీగా ఇచ్చిన ప్రజా స్వామిక పాలన అందిస్తామని అన్నారు. విద్యారంగానికి అతి తక్కువ నిధులు కేటాయించ డం వలన పెండింగ్ లో ఉన్న టువంటి విద్యార్థుల స్కాలర్షి ప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని అన్నారు. అద్దె భవనాలలో కొనసాగుతు న్న సంక్షేమ హాస్టల్స్, గురుకు లాలకు సొంత భవనాలు ని ర్మించాలని, ముఖ్యంగా విద్యా శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ర్పడి సంవత్సరం నర దాటు తున్నప్పటికీ కూడా ఇంతవర కు కనీసం విద్యాశాఖకు ఒక మంత్రిని కూడా కేటాయించక పోవడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. వెంటనే మంత్రిని కూడా కేటాయించాలని డి మాండ్ చేశారు. యూని వర్సి టీల అభివృద్ధి కోసం కూడా ఒ క్కొక్క యూనివర్సిటీకి 1000 కోట్లు కేటాయించాలని, ము ఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాకు ఒక యూనివర్సిటీ కేటాయిస్తా నని చెప్పినటువంటి సీఎం రే వంత్ రెడ్డి అసెంబ్లీలో ఈ యొ క్క యూనివర్సిటీకి కనీసం బ డ్జెట్ కూడా కేటా యించక పో వడంతో ఆదిలాబాద్ జిల్లా వి ద్యార్థులకు ఉన్నత విద్య దూ రం అవుతున్నటువంటి పరిస్థి తి ఉందని అన్నారు. కాబట్టి విద్యావ్యవస్థ బాగుపడాలంటే కనీసం విద్యారంగానికి ఏ రా ష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విద్యా రంగానికి కనీసం 30 శాతం ని ధులు కేటాయించాలని డి మాండ్ చేశారు. అక్రమంగా అ రెస్టు చేసిన విద్యార్థి, యువకు ల గొంతు నొక్కడమే ప్రజలు ప్ర జాస్వామ్య పాలననా? కాంగ్రె స్ ప్రభుత్వం సమాధానం చె ప్పాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్తులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధా వులు ఖండించాల్సిందిగా కోరారు. శుక్రవారం విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ ఆధ్వ ర్యంలో తలపెట్టిన చలో అసెం బ్లీ కార్యక్రమానికి వెళ్లిన పిడి ఎ స్ యు రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖం డించారు. తక్షణమే అరెస్టు చేసిన పిడిఎస్ యు రాష్ట్ర నాయకులను వెంటనే విడు దల చేయాలనీ డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారి లో ప్రగతిశీల ప్రజాస్వామ్య వి ద్యార్థి ఐక్యత పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సిడాం సాయి కుమార్ నాయకులు ఉన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### ఆరెల్లి మల్లేష్ మాదిగ.. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

### మంద కృష్ణ మాదిగ చిత్రపటా నికి పాలాభిషేకం



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ అన్నారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రణదీవ్ నగర్ లో ఎమ్మార్పీ ఎస్ మొదటిత రం నాయకు లు, పుల్లూరి రాజన్న మాదిగ, జిల్లా కార్యద ర్శి గడచంద మోహన్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవాలు నిర్వహిం చారు. ఎమ్మార్పీ ఎస్ వ్యవ స్థా పకులు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ అమరవీరుల కు నివాళు లర్పించే విధంగా ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్ర మా నికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని జెండా ఆవిష్కరించి, పాలాభిషేకం చే శారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సుదీర్ఘంగా మూ డు దశాబ్దాలుగా న్యాయమైన డిమాండ్ తో మొదలైన ఎమ్మా ర్పీఎస్ ఉద్యమం. 15% రిజర్వే షన్లను ఏ బి సి డి లు గా వర్గీక రించాలని ఒకే నినాదంతో అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు మందకృష్ణ మాదిగ అని అన్నారు. వారి పోరాట ఫలితమే నేడు విజ యం సాధించిందని అన్నారు.



అదేవిధంగా ఈ ఉద్యమంలో జాతి కోసం అసువులు బాసిన అమరవీరులకు వర్గీకరణ ను అంకితమిస్తూ, ఈ పోరాటంలో 30 సంవత్సరాలుగా లక్షలాది మంది, వేలాదిమంది ఉద్యమ కారులు జాతి కోసం ఎన్నో ఇ బ్బందులు ఎదుర్కొని శ్రమతో కూడిన కష్టం, త్యాగాలు దృఢ మైన సంకల్పబలం, ఊపిరిని చ్చిందని అన్నారు. ఈ సామా జిక న్యాయం కోసం అండగా నిలబడేటువంటి అన్ని వర్గాల ప్రజాస్వామ్యవాదులు, అనేక మంది ఉద్యమ శ్రేయోభిలా షులుగా తమ వంతు సహకా రం ఏనాడు మరిచిపోలేనిదని ఎమ్మార్పీఎస్ పోరాటం, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పారు, ఇకనుండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వచ్చిన రిజర్వేషన్ అవకాశాలను ప్రతి గడపకు చేరే విధంగా, విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి ఒక్కరిని ప్రోత్సహిస్తూ ముం దుకు సాగడమే లక్ష్యంగా, అం తిమంగా రాజ్యాధికారమే ధ్యే యంగా ముందుకెళ్తామని, ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకు లు ఆరేపల్లి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ మడిపల్లి మనోజ్ మాదిగ, రూరల్ మండలం ఇన్చార్జి తరుడి శంకర్ మాదిగ, జువ్వక చిన్నయ్య మాదిగ, రమేష్ , కిష్టన్న, అశోక్ మాదిగ, పొచ్చ న్న, ఉమేష్, మహిళలు, సావి త్రి, గంగుబాయి, రాంబాయి, రాజేశ్వర్,అశోక్,రవి,గణేష్,సాగర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**ఆదిలాబాద్ టౌన్ మార్చి 21, (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసంలో కఠి న ఉపవాస దీక్షలు పఠించిన ముస్లిం మైనార్టీ సోదరుల కో సం పట్టణంలోని ఉర్దూఘర్ షాదీఖానా పుత్లి బౌలిలో అమ న్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇ ఫ్తార్ విందును ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తో పాటు పట్టణ ప్రముఖులు సా జిద్‌ఖాన్, యూనిస్ అక్బానీ, సయ్యద్ సాజిదుద్దీన్, మున్సి పల్ మాజీ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, దుర్గం ట్రస్ట్ చైర్మెన్ దుర్గం శేఖర్ హాజర య్యారు. ముందుగా ముస్లిం సోదరులం దరికీ అతిథులు ముందస్తు రం జాన్ శుభాకాంక్షలు తెలియ జే శారు. ఇఫ్తార్ విందులో కలిసి పాల్గొని ఒకరికొకరు పండ్లు, ఫ లహారాలు తినిపించుకున్నా రు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రంజాన్ అంటేనే ఒక నియమ నిష్టలతో కూడు కున్న పండుగ అన్నారు. నిబద్ధ తతో ఎలా జీవనం సాగించా లో చాటి చెప్పే ఓ వేడుక అ న్నారు. అలాంటి పవిత్ర రంజా న్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రత్యేక ప్రార్థన లు చేయడం, అల్లాను ఆరాధిం చడం సమాజానికి మంచి సం దేశమన్నారు. శాంతి సౌభ్రాతృ త్వంతో కలిసి మెలిసి ఉంటేనే జీవన సాఫల్యతకు నిజమైన నిర్వచమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యంతో మెలగాలని, కులమతాలకు అతీతంగా పండుగలను అం దరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో కృష్ణ, నవీన్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, రమాకాంత్ కాంబ్లే, భీంఆర్మీ జిల్లా అధ్యక్షులు షకిల్, అడ్వ కేట్ గౌసొద్దీన్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, అమన్ ఫౌండే షన్ సభ్యులు అర్బాత్‌ఖాన్, పరమేశ్వర్, విఠల్ సిస్లే, ఖలీం, రాహుల్, షేక్ అజీం, గజానం ద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఇచ్చోడ లో రోడ్డు పనులకు భూమి పూజ

### బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



**ఇచ్చోడ రూరల్ మార్చి 21, (ప్రజా జ్యోతి)** మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ స్ప ష్టం చేశారు. శుక్రవారంఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం వద్ద ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధుల నుంచి 14 లక్షల రూపాయలతో మెయిన్ రోడ్ నుండి అయ్యప్ప ఆలయం వద్దకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అ నంతరం ఆలయ కమిటీ స భ్యులు ఆడే గజేందర్ ను శా లువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 8 కోట్ల రూ పాయల నిధులు తెచ్చామని, నియోజకవర్గంలో ప్రతి గూడెం లో రోడ్లు వేసే బాధ్యత తీసు కుంటానని అన్నారు. మంత్రి సీతక్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షులు కళ్లెం నా రాయణరెడ్డి, ఇచ్చోడ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్య వతి కోటేష్, ఇచ్చోడ మాజీ వైస్ ఎం పి పి జలైజాకు, బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతా రెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ ముస్తఫా, యువజన మండల అధ్యక్షులు క్రాంతి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నా యకులు శివ కాంత్ ప్రవీణ్, బూతి లక్ష్మణ్, గణేష్ ,కోటేశ్, చౌలె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం





## పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలపై సమీక్షా

### పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా

**బెల్లంపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి)** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ జాతీయ రహదారి ఎన్ హెచ్-63, ఎన్ హెచ్ -363 మరియు రాష్ట్ర రహదారి ఎస్ హెచ్ -1, ఎస్ హెచ్-24, %ూ% ఎస్ హెచ్-08, మిగతా రోడ్స్ లలో 2022 నుండి 2024 వరకు జరిగిన ప్రమాదాల వివరాలు, చనిపోయిన వారికీ వివరాలు, ప్రమాదం గల కారణాలు, ప్రమాదాల నివారణ తీసుకొన్న చర్యలు, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీస్ మరియు సంబందింత పోలీస్ స్టేషన్ ల అధికారులతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా "రోడ్డు సేఫ్టీ" సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రాంతాలను, బ్లాక్ స్పాట్స్ ను పవర్ గూగుల్ మ్యాపింగ్ ద్వారా సీపీ కి వివరించడం జరిగింది.సిపి మాట్లాడుతూ ..... రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి మొదల నుంచి చివరి వరకు ప్రయాణించే వారికి ట్రాఫిక్, రోడ్డు సేఫ్టీ పై ఒక నమ్మకం, భరోసా కలగాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని , బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబందిత అధికారుల తో కలిసి స్పాట్స్ సందర్శించి ప్రమాదాలకు సంబందించిన కారణాలు గుర్తించాలి, నివారణ మార్గాలను గుర్తించి పరిష్కార మార్గాల ఏర్పాటుకు కృషి చేయాలి. రేడియం స్టికర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారుల పై అవసరమైన చోట వాహన వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేయాలని, కెమెరాలు, లైట్లు, స్పీడ్ కెమెరాలు, జంక్షన్ ల వద్ద, పాదచారులు రోడ్డు దాటే దగ్గర జిబ్రా క్రాసింగ్, లైటింగ్, రోడ్డు రిఫ్లెక్టింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపి సూచించారు. మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలను సందర్శించాలి ప్రతి విషయం తెలుసుకోవాలి, ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలి. రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ ఉండాలి. సిసి కెమెరాల ఏర్పాటు కు ప్రాముఖ్యత ఇవ్వాలి నేర నియంత్రణలో ప్రధాన పాత్ర సీసీ కెమెరాలు పోషిస్తాయి. ప్రజలు రద్దీ ఉండే ప్రాంతాల్లో విసిబుల్ పోలీసింగ్ ఉండాలి తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ కాకుండా స్నాచింగ్, రాబరీ, గంజాయి అక్రమ రవాణాను మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నియంత్రించవచ్చు. డ్యూటీ సమయంలో సిబ్బంది మరియు అధికారులు స్వీయ రక్షణ పాటిస్తూ , జాగ్రత్తలు తీసుకోని విధులు నిర్వహించాలి అని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, రామగుండం శ్రీ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఐటీసీ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, సిసి హరీష్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగిన

# తొలి రోజు 10వ తరగతి పరీక్ష




**బెల్లంపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండల కేంద్రం లో శు క్రవారం రోజున ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల కేంద్రం తాండూర్ జడ్.పి.హెచ్.ఎస్ సెంటర్ లో 220 మంది కీ 220 విద్యార్థులు . అలాగే విద్యాభారతి సెంటర్ లో 174 మందికి 174 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు శుక్రవారం జిల్లా విద్యాధికారి యాదయ్య మండల విద్యాధికారి మల్లేశం, సిఐ కుమారస్వామి, ఎస్సై కిరణ్ కుమార్ లు పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమల్లో ఉందని గుంపులుగా తిరగడం, ర్యాలీలు డీజేలు పెట్టడం, పరీక్ష అయిపోయేంత వరకు ఇంటర్నెట్ సేవా కేంద్రాలను నిలిపివేయాలని పోలీసుల సూచనలు పాటించి పోలీసులకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# 13వ వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు

**బెల్లంపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గంగారం నగర్ లో శుక్రవారం పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో సిబ్బంది మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎక్కడికక్కడ తొలగించారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు పాల్గొన్నారు.

# వెలుగు దివిటి మందకృష్ణ మాదిగ



**మందమర్రి , మార్చి 21 ( ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ కేంద్రంలో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు, చెన్నూర్ దళిత యువజన సంఘం, అది జాంబవ సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణకు బిల్లు ఆమోదంతో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ముందుగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు .మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు కంపెల్లి సమ్మయ్య, చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చెన్నూరు సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు జీడి సారంగం మాట్లాడారు. మూడు దశాబ్దాల నిరీక్షణకు నేడు న్యాయం జరిగిందని అన్నారు. డెబ్బై ఏళ్ల స్వాతంత్ర్యంలో మాదిగలు తీవ్రమైన అన్యాయానికి గురయ్యారని గ్రామాల్లో పట్టణలలో అంధకారంలో మాగుతున్న మాదిగలకు వెలుగు దివిటీ మందకృష్ణ మాదిగ అని అన్నారు. మేము మాదిగ సామాజిక వర్గం అని చెప్పుకోలేని పరిస్థితుల నుండి మేము మాదిగ అని చెప్పుకోవడానికి గర్వ పడుతున్నాం అని అందుకు కారణం మందకృష్ణ అని అన్నారు. మాదిగ జాతి ఉన్నత వరకు మందకృష్ణ మేలు మరచిపోలేము అని అభినవ అంబేద్కర్ మందకృష్ణ అని కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజనర్సు, తుంగపిండి శంకర్, అవునూరి పోశం, బిదునూరి శంకర్, సంగి సదానందం, రొడ్డ మోహన్, ఉప్పులేటి నరేష్, సాకినాల శంకర్, సప్పిడి నరేష్, మంతెన సుమన్, చొప్పదండి స్వామి, గాలిపెల్లి సురేందర్, రాజేష్ తదతరులు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**బెల్లంపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి)** వేమనపల్లి మండలం లోని పలు గ్రామాల్లో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఎన్ఆర్ఆజీఎస్ రూ. 80 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను నాయకులు సంతోష్, సయ్యద్ అలీలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్వామి వారికి వెండి నాగాభరణం, కిరీటం సమర్పణ

**బెల్లంపల్లి, మార్చి 21(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్, బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి, మందమర్రి జిఎం దేవేందర్ లు హాజరై స్వామివారికి వెండి, నాగాభరణం కిరీటం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# ఏసిబి కేసులో తప్పుడు సాక్ష్యం చెప్పీన ముగ్గురు పై కేసు

### ఏసిబి డిఎస్పీ విజయ్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 21, (ప్రజా జ్యోతి)** ఏసిబి కోర్టులో తప్పుడు సా క్ష్యం చెప్పిన ముగ్గురు పై కేసు నమోదు చేసి నట్లు ఆదిలాబా ద్ ఏసిబి డిఎస్పీ విజయ్ కు మార్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామానికి చెందిన ముగ్గురు పై కేసు నమోదు చే సిన సందర్భంగా ఎసిబి డీ ఎ స్పి విజయ్ కుమార్ వెల్ల డించి న వివరాలు ప్రకారం గతంలో జిల్లా అసిస్టెంట్ డివిజనల్ ఇం జనీర్ గా పనిచేస్తున్న రేగుంట స్వామి 2010 లో రూ 10,00 0 వేల లంచం తీసుకుంటూ ఏ సీబీ అధికారులకు పట్టుబడ్డా రు. అప్పటినుంచి ఏసీబీ కో ర్టులో కేసు ట్రయల్ నడుస్తుం డగా అసిస్టెంట్ డివిజనల్ ఇం జనీర్ పై ఫిర్యాదు చేసిన వ్యక్తు లే తిరిగి సదరు పట్టుబడిన ఇంజనీయర్ కు అనుకూ లం గా కోర్టులో తప్పుడు సాక్ష్యం చెప్పినట్టు డిఎస్పి తెలిపారు. తప్పుడు సాక్ష్యం చెప్పిన మం డలం సిరిచెల్మ గ్రామంకు చెంది న కన్నమయ్య, నారాయణ, మలయ్య లు ఏసీబీ కోర్టు లో తప్పుడు స్టేట్మెంటు ఇచ్చినం దుకు కేసు రిజిస్టర్ చేసి వీరి పై చర్యలు తీసుకోవాలని ఏసీబీ కరీంనగర్ సెషన్ కోర్టు జడ్జి గు రువారం తీర్పునిచ్చారు.ఇలా లంచా అవతారాలును పట్టిం చినట్టే పట్టించి మరల తిరిగి వారికి అనుకూలంగా తప్పుడు సాక్ష్యం కోర్టు లో చెప్పినట్లయి తే ఇటువంటి శిక్షలు ఖరారు అ వుతాయని నిర్భయంగా ఎవరై నా లంచావతారుల గురించి ఎ టువంటి భయ భ్రాంతులకు గు రి కాకుండా తమ దృష్టికి తీసు కురావాలని, వారి విషయాలు గోప్యంగా ఉంచుతామని అది లాబాద్ ఏసీబీ డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు. ఈ నిర్భ యంగా ఎవరైనా లంచా వతా రాల గురించి, ఎటువంటి భ యభ్రాంతులకు గురికాకుండా తమ దృష్టికి తీసుకు రావాల ని, వారి విషయాలు, గోప్యం గా ఉంచుతామని ఆది లాబా ద్ ఏసీబీ డిఎస్పీ విజ య కుమార్ తెలిపారు.